ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ - అద్దె వాహనములు సమకూర్చిన తెన్నేటి ట్రావెల్స్ కు జనవరి 2019 నెలకు అయిన ఖర్చు రూ.4,00,752/- (నాలుగు లక్షల ఏడు వందల ఏభై రెండు రూపాయలు) ను మంజూరు చేయుట – జారీ.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:456 తేదీ:28-2-2019.

క్రింది వాటిని **పరిశీలించండి:-**

1. జి.ఓ.ఆర్.టి.సంఖ్య.32, ఆర్థిక (ఎఫ్.ఎం.యు.జిఏడి. 1) శాఖ తేది.4-1-2019.
2. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 970/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2019/02-01, తేది: 25-2-2019
3. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 970/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2019/02-02, తేది: 25-2-2019

***

ఉత్తర్వు:

పై సూచిక 1 లో ఆర్థిక శాఖ HOA:2052-090-05-130-134 కు 50,00,000/- (ఏభై లక్షల రూపాయలు) అదనపు నిధులు ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారుల అద్దె వాహనముల చెల్లింపుల కొరకు సమకుర్చినది

2. పై సూచిక 2 మరియు 3 లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారులకు తెన్నేటి ట్రావెల్స్ జనవరి 2019 నెలలో సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.4,00,752/- (నాలుగు లక్షల ఏడు వందల ఏభై రెండు రూపాయలు) బిల్లులను పంపిస్తూ వాటికి నగదు జమచేయమని కోరినారు.

3. ప్రభుత్వము పై సూచిక 2 మరియు 3 లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు పంపిన ప్రతిపాదనలను పరిశీలించి ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారులకు జనవరి 2019 నెలలో తెన్నేటి ట్రావెల్స్ సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.4,00,752/- (నాలుగు లక్షల ఏడు వందల ఏభై రెండు రూపాయలు) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్యులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది

4. పై పేరా 3 లో మంజూరు చేసిన నగదును తెన్నేటి ట్రావెల్స్ కు పంపిణీ చేయు వివరాలు క్రింద తెలియచేయడమైనది.

వరుస సంఖ్య	ఏజెన్సీలు	మంజూరు చేసిన నగదు	బ్యాంకు ఖాతా సంఖ్య	ఐ ఎఫ్ ఎస్ సి కోడ్	పాన్ సంఖ్య
అ	తెన్నేటి ట్రావెల్స్, విజయవాడ	4,00,752	కరెంటు ఖాతా సంఖ్య 1441135000005024, కరూర్ వైశ్య బ్యాంకు, బందర్ రోడ్ బ్రాంచ్, విజయవాడ	KVBL 0001441	ACYPT 3335R.
	మొత్తము	4,00,752			

(త్రిప్పిచుడుము)

5. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు పైన మంజూరు చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ ల బ్యాంకు ఖాతాలకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి
సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)
డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి
ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
తెన్నేటి ట్రావెల్స్, విజయవాడ

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).